## త్రిబుల్ ఆర్ నుండి మా భూములను కాపాడండి

### -ఎమ్మార్వోకు నిర్దవెల్లి గ్రామస్తుల వినతి

**కేశంపేట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**

త్రిబుల్ ఆర్ రోడ్డు మా వ్యవసాయ పొలాల్లో నుండి వేయడంతో నిర్ధావెల్లి గ్రామాల రైతులను జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతామని వెంటనే త్రిబుల్ ఆర్ పనులను నిలిపివేసి మమ్మల్ని ఆదుకోవాలని నిర్ధవెల్లి గ్రామస్తులు బుధవారం స్థానిక తహసిల్దార్ ఆజాం అలికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్ర మంలో నిడదవెల్లి మరియు రంగంపేట గ్రామల రైతులు మరియు యువకులు పాల్గొన్నారు.









రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## సీజనల్ వాధ్యులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి : డిఎంఅండ్‌హెచ్ఓ లలితాదేవి

**పూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

ప్రజలకు సీజనల్ వాధ్యులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ లలితాదేవి సూచించారు. బుధవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అకస్మాత్తుగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా వాతావరణ మార్పులతో ప్రజలకు సీజనల్ వాధులుసోకే ప్రమాదం ఉందని వాటి నివారణకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆరోగ్యకేంద్రంలో ఉన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ ఇక్బాల్, సిబ్బంది సైదాబీ, రవికుమార్, మహ్మద్ సాజీద్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ లలితాదేవి

## సాంకేతిక నైపుణ్య అభివృద్ధితో యువతకు ఉపాధి

### -మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**దుద్యాల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** యువత ఆదునిక సాంకేతికత ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం దుద్యాల మండలం హకీంపేట పరిసరాల్లో నూతనంగా నిర్మించే అధునాతన సాంకేతిక కేంద్రానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఏటీసీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కోట్ల రూపాయలతో ఏటీసీ, ఐటిఐ లు బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. రూ.7. 20 కోట్ల వ్యయంతో హాకీంపేటలో చేపట్టే ఆధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. భవన నిర్మాణమే కాకుండా అధునాత నయంత్రాల కొనుగోలు కోసం 36 కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఏటీసీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. యువత సాంకేతిక రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచు కుంటూ ఉపాధి పొందాలని మంత్రి పిలుపునిచ్చా రు. యువత సాంకేతిక రంగాన్ని అంది పుచ్చుకు న్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభం అని మంత్రి అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యువత ను ప్రోత్స హిస్తూ ఏటిసిల్లో చేరే విధంగా చూడాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంచి తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మేనేజర్ కవిత, ఏటిసి ప్రిన్సి పల్ కన్వీనర్ నరేంద్ర బాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, తహసిల్దార్ కిషన్, నాయకులు అవుటి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, సీతారాం నాయక్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏటీసీ భవన నిర్మాణికి భూమి పూజ చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

## ఎమ్మెల్యేని కలిసిన ధర్మన్నగూడ గ్రామస్థులు

**యాచారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యాచారం మండలంలోని పలు గ్రామాల సమస్యలు నా దృష్టికి తీసుకురావడం ఎంతో సంతోషకరమని మీ సమస్యలన్నిటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్మన్నగూడా గ్రామం నుండి పెద్దతుండ్ల వరకు ఉన్న 1.5 కిలో మీ మట్టి రోడ్ కు నిధులు మంజూరు చేసి బీటీ రోడ్ వేయాలని అనుమాండ్ల యాదయ్య(ఇందిరమ్మ ఇల్లు )ఇంటి మీదినుండి వున్నా 11కేవీ కరంటు లైన్ తీసి వేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే. మల్ రెడ్డి రంగారెడ్డి కి సిపిఎం పార్టీ బృందం వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్ కు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య తాజా మాజీ సర్పంచి ఎం భాషయ్య లు మాట్లాడుతూ....ధర్మన్న గూడా నుండి పెద్ద తుండ్ల వరకు 1.5 కిలో మీటర్ రోడ్ వుంది ఈ రోడ్ పై అప్పటి సిపిఎం పార్టీ ఎమ్మెల్యే. వున్నప్పుడు మెటల్ వేయడం జరిగింది. అప్పుడు చిన్న తుండ్ల ఆకులమైలారం బస్సులు అన్ని.కూడా ఈ రోడ్ నుండే వచ్చేటివి. రోడ్ పూర్తిగా చేడి పోవడం వలన గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిధులకోసం మాజీ ఎమ్మెల్యే దగ్గరికి ఎన్నో సార్లు సర్పంచి తీరగడం జరిగింది తిరగగా తిరగగా రోడ్ మంజూరు చేసినమని చెప్పి సర్వేలు కూడా చేయడం జరిగింది కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుందనీ అన్నారు. గ్రామానికి లింకు రోడ్ ఇబ్రహీంపట్నం పోవడానికి ఉపయోగంగా ఉండేది రోడ్ ఇప్పుడు పూర్తిగా చేడి పోవడం వలన రాక పోకలకు తీవ్ర ఇబ్బందిగా ఏర్పడిదన్నారు. 4 కిలో మీటర్లు చిన్నతుండ్ల రోడ్ నుండి తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రూట్లో బస్సు లు పూర్తిగా రావడం లేదు కాలేజే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి మా గ్రామంపై ప్రేమ చూపి నిధులు మంజూరు చేయాల ని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో నిరు పేద కుటుంబం అనుమాండ్ల పద్మ భర్త యాదయ్యకు ప్రభుత్వం ఇం దిరమ్మ ఇల్లు మంజూరు చేసింది వున్నా పెంకు టిల్లు కులగొట్టి ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్నా రు అప్పటికే ఇల్లు మీది నుండి వున్నా 11 కె.వి కరంటు లైన్ ఉండటం మూలంగా పిల్ల ర్ల వరకు లేపడం జరిగింది సరిగ్గా పిల్లర్ మీదనే ప్రమాదకరంగా కరంటు తీగలు ఉండటం వలన ఇల్లు నిర్మాణం ఆగిపోయింది కాబట్టి పేద కుటుంబంపై దయ తలచి 11 కె. విద్యుత్ తీగలను తీసి వేసి ఇల్లు నిర్మాణానికి సహకరించగల రని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు ఎం బాల్ రాజ్ మాజీ వైస్ మాజీ ఎంపీపీ.ఎం శ్రీమన్నారాయణ, శాఖ కార్యదర్శి పి రమేష్, నాయకులు రాములు, పి సత్యనారాయణ ,జె హన్మంతు, గోపాల కృష్ణ ,జి శ్రీశైలం,ఏ యాదయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో ధర్మన్నగూడ గ్రామస్తులు

## శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**కీసర, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వసతిగృహంలో అన్ని వసతులు, ఆటవస్తువులు కల్పిస్తామని బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి విద్యార్థులతో అన్నారు. కీసర మండలంలోని తెలంగాణా బాలుర రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ తరగతిగదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ ఏమేమి అవసరమున్నాయని అడుగగా విద్యార్థులు స్పందిస్తూ సరిపడా త్రాగునీరు, వాడుకునే నీరు, లైబ్రరీలో పుస్తకాలు, క్రీడల పరికరాలు సరపడా బిట్స్ కావాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అన్ని ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, పాత భవనంలో వర్షం నీరు రావడం గోడలు నిమ్ముగా ఉండటం పరిశీలించి కలెక్టర్ అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. వంటశాలలో కోతుల బుడద ఎక్కువగా ఉన్నందున గ్రిల్స్ డోర్స్ కావాలని ప్రిన్సిపల్ తెలుపగా కలెక్టర్ గ్రిల్స్ డోర్స్ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కలెక్టర్ రైఫిల్ షూటింగ్ రూమ్ కిచిఎన్ స్టోర్ అన్ని గదులు కలియ తిరిగి పరిశీలించారు. మెనూ ప్రకారం బోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వండిన భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు. కలెక్టర్ వెంట డిఈఓ విజయకుమారీ, కీసర తహశీల్దార్ అశోక్, ప్రిన్సిపల్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

## రైతులకు తప్పని యూరియా కష్టాలు.



షాబాద్ లో యూరియా కోసం లైన్‌లో నిలబడిన రైతులు.

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

షాబాద్ మండల కేంద్రంలోని రైతు సహకార కేంద్రంలో యూరియా పంపిణీ జరుగుతుంది. పోలీసుల బందోబస్తు నడుమ ఒక్కొక్కరికి రైతుకు రెండు బస్తాల యూరియాను పంపిణీ చేస్తున్నారు. బుధవారం ఒక్కసారిగా రైతులు గంటలు కొద్ది లైన్ లో నిలబడి ఇచ్చే రెండు బస్తాలకు ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని పంటలకు సరిపడా సరఫరా చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్న. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏరుకోరు తెచ్చుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మాకు బాగా బుద్ధి చెబుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## పిల్లలకు విద్య, పరిశుభ్రతతో పౌష్టికాహారం అందించాలి



బాలల వికాస కేంద్రంలో చిన్నారులతో ముచ్చటిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

**శామీర్‌పేట్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** చిన్నారులకు ఆటపాటలతో, ఆటవస్తువులతో విద్య, పరిశుభ్రతతో పౌష్టికాహారం అందించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. శామీర్‌పేట్ మండలం లాల్‌గడిమలక్‌పేట్‌లోని హెచ్‌బిఎల్ భగీరథ బాలల వికాస కేంద్రాన్ని బుధవారం ఏసీ సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు హాజరవుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హాజరుకానీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని బడికి తీసుకురావాలని ఆమె సూచించారు. గర్భిణీలు ఎంతమంది వస్తున్నారని, వారికి గుడ్లు, పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టికాహారాన్ని గుడ్లు అందించాలని పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పుట్టినరోజు ఉన్న విద్యార్థులకు బొమ్మలను కానుకలను ఆమె అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ నిర్వహణ బాగున్నాయని అంగన్‌వాడీ టీచర్లను అదనపు కలెక్టర్ రాధిక అభినందించారు.

## మేడ్చల్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణ పనుల్లో జాప్యం

### -ప్రజలకు తప్పని తిప్పలు
### -అధికారుల పట్టింపు కరవు

**మేడ్చల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త ః**

అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టుల అలసత్యంతో మేడ్చల్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనుల కారణంగా స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వివేకానంద విగ్రహం నుంచి పోలీస్ క్వార్టర్స్ వరకు జరుగుతున్న ఈ పనులు నత్త నడకన సాగుతుండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ వ్యవస్థ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ పనుల వేగం మాత్రం ఆశించినంతగా లేదు. గతంలో హౌసింగ్ బోర్డు వరకు పనులు పూర్తయినప్పటికీ, అక్కడి నుండి పోలీస్ క్వార్టర్స్ వరకు, లైబ్రరీ వరకు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తికావడం లేదు. రోడ్డు మధ్యలో తవ్విన గుంతలు అలాగే వదిలేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ దారిలో వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనుల ఆలస్యానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, లేక అధికారుల పర్యవేక్షణ లోపమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ట్రాఫిక్ సమస్యలు, రోడ్డుపై దుమ్ము, ధూళి, మరియు ప్రమాదాలు పెరుగుతున్నాయి.

**అధికారుల ప్రణాళిక లోపం....**

మేడ్చల్ హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై సెంట్రల్ డ్రైనేజీ పనులు జరుగు తుండగా , అధికారుల ప్రణాళిక లోపంతో ఒకేసారి పక్కన ఉన్న కాలనీలలోని రోడ్ల వెంట కూడా డ్రైనేజీ పనులు ప్రారంభించడంతో ప్రజల కష్టాలు మరింత రెట్టింపు అయ్యాయి. ప్రజలు తమ ఇళ్లకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ తవ్వేసి ఉండడంతో వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. చాలా చోట్ల, ఇళ్ల ముందు పెద్ద పెద్ద గుంతలు తవ్వి వదిలేయడంతో కాలి నడకన వెళ్లడం కూడా కష్టంగా మారింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, మహిళలు ఈ పరిస్థితి వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఈ పనులను సమన్వయం లేకుండా చేపట్టడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రధాన రహదారిపై పనులు పూర్తయిన తర్వాత పక్కన ఉన్న రోడ్లపై పనులు చేపడితే ఈ ఇబ్బందులు ఉండేవి కావని స్థానికులు అంటున్నారు. పైగా, పనులను చాలా నెమ్మదిగా చేస్తుండటంతో సమస్య మరింత జటిలమవుతోంది. వర్షాకాలం నేపథ్యంలో, ఈ అసంపూర్తి పనులు ప్రజలను మరింత భయపెడుతున్నాయి. రోడ్లపై ఉన్న మట్టి, ఇసుక వర్షానికి కొట్టుకొచ్చి ఇళ్ల ముందు బురదగా మారుతోంది. మురికి నీరు నిలిచిపోయి దోమలు పెరిగే ప్రమాదం ఉందని, దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పనులను వేగవంతం చేయాలని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో డ్రైనేజీ నిర్మించి వదిలివేయడం వల్ల ఏర్పడిన గుంతలు



మేడ్చల్‌లో పనులు నడుస్తున్న రైల్వే స్టేషన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న పక్క రోడ్డులో నత్తనడకన నడుస్తున్న డ్రైనేజీ పనులు

## హామీల అమలులో రేవంత్ సర్కారు విఫలం : బిజెపి

**ఆమనగల్లు, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** అధికార దాహంతో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు ఘోరంగా విఫలం చెందిందని బిజెపి రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్ అన్నారు. 6గార్యంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 66 మోసాలతో ప్రజలను మోసం చేసిందని ఆయన ఘాటుగా విమర్శించారు. బిజేపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం ఆమనగల్లు మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద స్థానిక భారతీయ జనతా పార్టీ ఒకరోజు నిరాహారదీక్ష చేపట్టింది. పార్టీ శ్రేణులు దీక్ష కూర్చున్నారు. ఈకార్యక్రమానికి మాజీ జడ్పీటీసి, బిజెపి రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థపాలనతో తెలంగాణలో ఏఒక్క వర్గం సంతృప్తిని వ్యక్తం చేయలేకపోతుందన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విపక్షాలను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. హైడ్రా పేరుతో పేదల జీవితాలలో అలజడి సృష్టిస్తున్నారని, అనేకమంది నివాసాలు కోల్పోయి దిక్కుతోచని స్థితిని ఎదుర్కుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడి తప్పిన నేటికి పట్టించుకోకపోవడం శోచనీయమని చెప్పారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతిఒక్క హామిని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేర్చవలసిందేనని, లేదంటే భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్స్ దుడ్డు కృష్ణ యాదవ్, శ్రీకాంత్‌సింగ్, కృష్ణానాయక్, చెన్నకేశవులు, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, ఎర్రోళ్లుమహేష్, పత్య నాయక్, మొక్తాల వెంకటయ్య, జగన్ రెడ్డి, బాలునాయక్, ప్రవీణ్ రెడ్డి, విష్ణు చారి, యాదయ్య, పారిష్‌యాదవ్, పాండు, రాము నాయక్, సురేందర్, సంజ్యా నాయక్, సిద్దు, హరి, మేడిశెట్టి శ్రీధర్, సాయిబాబా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మంగళపల్లిలో.....** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రతిగ్రామపంచాయతీలో చేపట్టిన బిజెపి ఒకరోజు నిరాహారదీక్ష మంగళవారం మంగళపల్లిలో విజయవంతమైంది. బిజెపి మండల అధ్యక్షుడు కెకె శ్రీను నేతృత్వంలో గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీను నిరాహారదీక్షలో కూర్చున్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలు ఎండగట్టాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను వెంటను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, పాల్గొన్నారు.




ఆమనగల్లులో ఒకరోజు నిరసనదీక్ష చేస్తున్న బిజెపి శ్రేణులు

## ప్రజాసంక్షేమ కోసం ప్రభుత్వం కృషి

### -స్పీకర్ ప్రసాద్‌కుమార్

**మర్పల్లి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందనీ పేదవాడికి సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి ప్రభూత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందనీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం మర్పల్లి మండలంఒని కల్కోడ గ్రామ మాజీ సర్పంచ్ రాచన్న ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి శంకర్‌పల్లి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రీ చికిత్స పొందుతుండగా స్పీకర్ ఆయనను పరమార్శించారు. అనంతరం మర్పల్లి లోని పలు గణేష్ మండపాలలో పూజలు నిర్వఇంచారు. అనంతరం మండల కేంధ్రంలోని రేషన్ షాపులో సెప్టెంబర్ నెలకు సంబందించి రేషన్ బియ్యాన్ని లబ్దీదారులకు పంఫిణి చేశారు. ఈకార్యక్రమంలో తహశిల్దార్ పురుశొత్తం నాయకులు రాములు యాదవ్, పార్టీ అధ్యక్షుడు టి.సురేశ్, ఖలీమొద్దీన్, రామేశ్వర్, ఫస్సీ దివాకర్, శేఖర్‌యాదవ్ యస్.లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శీ లక్ష్మకాంత్ తదితరులు పాల్గోన్నారు.



బియ్యం పంపిణి చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

## రైతు రుణమాఫీ చేయాలని ఎంపి, ఎమ్మెల్యేలకు రైతుల విజ్ఞప్తి



మల్కాజ్‌గిరి ఎంపీ రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలకు వినతిపత్రాలు అందజేస్తున్న రైతులు, అఖిలపక్ష నేతలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో వ్యవసాయ ఋణాలు పొందిన రైతులకు రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఋణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని ఉమ్మడి ఘట్‌కేసర్ మండల రైతులు బుధవారం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రైతు ఋణమాఫీ సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ నుంచి రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిల నివాసాలకు వెళ్లి కలిసారు. ఘట్‌కేసర్ సొసైటీలో పంట ఋణాలు పొందిన 1,189 మంది రైతులకు ఇప్పటి వరకు ఋణమాఫీ అమలు కాలేదని అధికారులతో చర్చించి వెంటనే మాఫీ చేయాలని వారు ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. ఋణమాఫీ కోసం రైతులు గత కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారని అధికారులకు తెలియజేసినప్పటికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదని చెబుతున్నారని పేర్కొన్నారు. జాతీయ, వాణిజ్య బ్యాంకుల్లో రైతు ఋణమాఫీ చేశారని సహకార సొసైటీల ద్వారా పొందిన ఋణాలు మాత్రం మాఫీ కాక, రీషెడ్యూల్ చేయకపోవడంతో రైతులు పంటల సాగు కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిజెపి మేడ్చల్ రూరల్ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల దర్మారెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నల్లోళ్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, చిలుగూరి ఆనంద్‌లతో పాటు అఖిలపక్ష నాయకులు, రైతులు ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి వచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ , 3, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. మండలంలోని దాస్యతాండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పనులు చేసిన వెంటనే ప్రభుత్వం డబ్బులు తమ ఆకౌంట్లలో జమ చేస్తుందని ఆయన పెర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం పనులు ఏ దశలో ఉన్న ఉంటే ఆ బిల్లులు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రావు, పంచాయితీ కార్యదర్శులు పాండురగంగౌడ్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్‌టిసెల్ అధ్యక్షుడు చందునాయక్, భాస్కర్, కుమార్, సరేందర్, పాండు, మంగ్యానాయక్, వెంకటేష్,ఆలీ, ఖదీర్, యాదగిరి, యూసుప్, ప్రెమ్‌కుమార్ పాల్గొన్నారు.

### మెడినోవా అస్పత్రిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు

**మేడ్చల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని మెడినోవా ఆస్పత్రిలో గుండె సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని కార్డియాక్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ జగదీష్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్ ప్రాంత ప్రజలకు గుండె సంబంధిత అత్యవసర చికిత్సలను స్థానికంగా అందించే లక్ష్యంతో, మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో భాగమైన మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పత్రిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె జబ్బుల విషయంలో ప్రతి క్షణం చాలా కీలకమని, ఈ క్యాథ్ ల్యాబ్‌తో, రోగులు స్థానికంగానే తక్షణమే ఆధునిక చికిత్సను పొందగలరని తెలిపారు. ఈ నూతన సదుపాయంతో ఎన్నో ప్రాణాలను కాపాడటమే కాకుండా, మేడ్చల్, పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై గోల్డెన్ అవర్ చికిత్స కోసం హైదరాబాద్ నగరానికి వెళ్ళవలసిన అవసరం లేదని వివరించారు. ఈ క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుతో మెడినోవా ఆసుపత్రిలో 24/7 సమగ్ర గుండె సంరక్షణ సేవలను అందిస్తుందని, అందులో హార్ట్ ఎటాక్ నిర్వహణ, యాంజియోగ్రఫీ, యాంజియోప్లాస్టీ, పేస్‌మేకర్ ప్రక్రియలతో పాటు ఇతర ప్రాణాలను రక్షించే గుండె చికిత్సలు నిరంతరం అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం మెడిసిటి సీఈఓ ఇనిష్ మర్చంట్ మాట్లాడుతూ, మెడినోవాలో కార్డియాలజీతో పాటు న్యూరాలజీ, న్యూరో సర్జరీ, బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్, మెడికల్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, బారియాట్రిక్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్స్ వంటి అనేక సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే మేడ్చల్‌లో మొట్ట మొదటి స్ట్రోక్ యూనిట్‌ను ప్రారంభించిన మెడినోవా హాస్పిటల్, ప్రస్తుతం అధునాతన క్యాథ్ ల్యాబ్‌తో ప్రజల ప్రాణాలను రక్షించే ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే తమ నిబద్ధతను మరింత బలోపేతం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**దోమ.సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు చందర్ నాయక్ అన్నారు.బుధవారం దోమ మండల పరిధిలోని గొట్ల చెల్క తాండ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయనని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి,సురేష్ లబ్దిదారులు పాల్గొన్నారు.

### పటేల్ కాలనిలో గణనాథునికి తిరుపతిరెడ్డి ప్రత్యేక పూజలు


గణపయ్య పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతి రెడ్డి

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** పటేల్ కాలనీలో కొలువుదీరిన గణ నాథునికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించాడు.గణేష్ నవరాత్రి ఉత్సవాల ు పురస్కరించుకొని మండల కేంద్రం లోని పటేల్ కాలనీలో మండల యువజన కాంగ్రెస్ నాయకుడు బొల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో గణనాథుని ప్రతిష్టించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అతడు అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముఖ్య అతిథిగా హాజరై గణ నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించాడు.అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ఎలాంటి విఘ్నాలు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజక వర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాడు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయనతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులకు యువజన కాంగ్రెస్ నాయకుడు శాలువాతో ఘనంగా సన్మానించాడు.ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్య నేతలు గండీడ్ నర్సింలు గౌడ్,వెంకట్ రాములు గౌడ్ ,కోవుర్ వీరేశం, బలిజ మల్లేష్,గొట్టిముక్కల నరేందర్,రాములు, కాశప్ప, పెద్ద హన్మయ్య, కమిటీ సభ్యులు ఉప్పరిఅనిల్ ,పొట్ట జగదీష్ యాదవ్, పిట్ల రాఘవేందర్,ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల విరాళం



అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు విరాళంగా అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్03, ప్రభాతవార్త :** తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలు, ఇతర సామగ్రిని విరాళం అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప కూతురు కీర్తన రాంచరణ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్ 20వ వార్డ్ అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు, ర్యాక్‌ల ు అందజేశారు. ఇటీవల తిమ్మాయిపల్లి, తాండూరు ప్రాంతాల్లో స్కూల్ విద్యార్థులకు ప్లేట్లు, పుస్తకాలు, మంచి నీటి ట్యాంక్‌ల ు అందజేశామని శరణు బసప్ప గుర్తు చేశారు. సమాజం అభివృద్ధిలో లయన్స్ క్లబ్ పాత్ర కీలకంగా ఉందని, ము న్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడు తామని వివరించారు. పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడీ సెంటర్లో కుర్చీలు లేక చిన్న పిల్లలకు అసౌకర్యంగా ఉందని టీచర్ రాధ విజ్ఞప్తి మేరకు వాటిని సమకూర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజ్, కోశాధికారులు గౌరీ శంకర్, సల్లా దామోదర్, ప్రతినిధులు ఓం ప్రకాష్, సోమాని, వై.బసనప్ప, ఎల్.సంగప్ప, చిన్నారులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : తిరుపతిరెడ్డి


అధికారులతో కలిసి షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు 3 (ప్రభాతవార్త:** మైనారిటీల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో రూ.2.50 కోట్లతో నూతన షాదీఖానా నిర్మాణానికి అధికారులు, నాయకులతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ ప్రాంతంపై ఫోకస్ పెట్టడంతో అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూర్ చేస్తున్నారన్నారు. కొడంగల్‌ను అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు ఇప్పటికే విద్యపరంగా ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, వెటర్నరీ కళాశాలలను ప్రభుత్వం మంజూర్ చేసిందన్నారు. కొడంగల్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు చిరువ్యాపారుల డబ్బాలను తొలగించడంతో వారికి న్యాయం చేసేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.యూసుఫ్, ఎన్.ప్రశాంత్, నయీమ్, ఆసిఫ్‌ఖాన్, సయ్యద్ హమీద్, అశ్వాఖ్, సీపీఐ నాయకులు ఇందనూర్ బషీర్, మైనారిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు హాఫీజ్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మేర్గు వెంకటయ్య

**దుద్యాల్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలు మండల కేంద్రంలోని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పలు గ్రామాలకు సంబంధించిన 100 మంది ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుద్యాల్ మండల కేంద్రం కావాలని బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నామన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ు ఏర్పాటు చేయకుండా ఇతర గ్రామాలలో ఏర్పాటు చేస్తుండం బాధాకరమని అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్ ఇలా అన్నింటిని దుద్యాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తే మండలం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ తీరు ను నిరసిస్తూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన అధికార పార్టీ నాయకులు అసహన వ్యక్తం చేశారు. మండల కేంద్రం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ కార్యాలయాలు జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఐటిఐ కళాశాలల ు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, దుద్యాల్ మాజీ సర్పంచ్ ఖాజ, పిఏసిఎస్ డైరెక్టర్ ఖలీల్ పాషా, కుదురుమల్ల, దుద్యాల్, ఆలేడ్, నాస్కాన్ పల్లి, చిల్ముల్ మైలారం తదితర గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## మన సంస్కృతిని సాంప్రదాయ కళలను ప్రోత్సహించాలి

**సంస్కారభారతి జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ రంగయ్య**


గణనాథుడి వద్ద పూజలో పాల్గొన్న భక్తులు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వినాయక చవితిని పండుగను పురస్కరించుకుని సంస్కార భారతి జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ షాద్ నగర్ విభాగ్ మరియు తెలుగు రుచులు షాద్ నగర్ వారి సహకారంతో నిన్న రాత్రి షాద్‌నగర్‌లో అందంగాఅత్యంత ఆకర్షణీయంగా, వినూత్నరీతిలో మండపాలను ఏర్పాటుచేసి భక్తి శ్రద్ధలతో పూజస్తున్న ఐదు మంటపాలను ఎంపిక చేసి మంటపాల నిర్వాహకులను ఘనంగా జ్ఞాపిక, షాలువా, సర్టిఫికెట్ లతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ. వీ. రంగయ్య మాట్లాడుతూ సంస్కారభారతి జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ, ఇది జాతీయ స్థాయిలో మన సంస్కృతిని సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని షాద్ నగర్ లో అనేక మంటపాలు ఎంతో ఆకర్షణీ యంగా, రంగురంగుల విద్యుత్ దీపాలతో రకరకాల సెట్టింగలతో వివిధ రకాల సామాజిక అంశాలు స్పృజించేలా సృజనాత్మకంగా ఒక మండపాన్ని మించి మరొక మండపం తయారు చేసి మన సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పూజలు నిర్వహిస్తున్నారని వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అందమైన మంటపాలకు అభినందన పురస్కారాలు పేరుతో షాద్ నగర్ పరిధిలోని మా సభ్యుల దృష్టిలో ఉన్న అందంగా, ఆకర్షణీయంగా వినూత్నంగా ఉన్న ఐదు మంటపాలు1.వివేకానంద సేవాసమితి పద్మావతి కాలనీ, 2.దోస్తానీ గణేష్ మండలి విజయనగరం కాలనీ 3.వినాయక మండలి గంజ్ 5.బాల గణేష్ మండలి పటేల్ రోడ్ నందు గల ఐదు మంటపాలను ఎంపికచేసి పురస్కారాలు అందించి సత్కరించడం జరిగింది అన్నారు.కార్యక్రమంలో బెజగం రమేష్ ,సంస్కార భారతి.రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ.కె.రంగనాధం, ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్ శివ ఉపాధ్యక్షులు శ్రీ వడ్లరమేష్, గౌరవ సలహాదారు నవోదయ సేవాశ్రమం నిర్వాహకులు జి. రంగారెడ్డి సరస్వతీ శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరేశం, సంస్కార భారతి మాతృశక్తి కన్వీనర్ స్వాతిరెడ్డి, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ శ్రీ నాగిళ్ల కిషోర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అవార్డుల కార్యక్రమము విజయవంతం కావడానికి సహకరించిన బెజగం రమేష్, తెలుగు రుచులు రవీందర్ శివకు మంటపాల నిర్వాహకులకు సంస్థ గౌరవ అధ్యక్షులు కె. రంగనాథం గారు అభినందనలు తెలియజేశారు.

## పైసలు ఇయ్యక కాంట్రాక్టర్ పారిపోయిండు..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ -అయ్యవారి పల్లి వాగుపై ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ పెద్దలు అయ్యావారిపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం విషయంలో అప్పటి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో వారు బ్రిడ్జి నిర్మాణం చేపట పారిపోయారని ఇందులో కాంట్రాక్టర్ తప్పులేదు అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈమధ్య తీవ్ర వర్షాలకు అయ్యావారిపల్లి వాగు ప్రవహించడం ఉధృతంగా ఉండడంతో గ్రామాలకు మధ్య రాకపోకలు లేకపోవడం, గ్రామానికి చెందిన అంజన్ రెడ్డి అనే వ్యక్తి సకాలంలో చికిత్స లభించక మరణించిన వ్యవహారంపై జర్నలిస్టు కెపి ఎమ్మెల్యేను వాగు బ్రిడ్జి వ్యవహారంలో వివరణ కోరారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ స్పందించి మాట్లాడుతూ ఫరూక్ నగర్ మండలం అయ్యవారి పల్లి గ్రామ వాగు నిర్మాణం కోసం నిధులు సమకూర్చకపోవడంతో ఆ పనులు మధ్యంతరంగా ఆగిపోయాయని వాగు నిర్మాణం చేపట్టలేక కాంట్రాక్టర్ చేతులెత్తేసి పరారయ్యాడని కాంట్రాక్టర్ తమ చేతికి కూడా దొరకడం లేదని గ్రామస్తులు అతన్ని పట్టుకొని తెచ్చినా డబ్బులు ఇచ్చి మరి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సూచనప్రాయంగా తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్ ను రప్పించి పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో షాద్ నగర్ ఓల్డ్ హైవే రోడ్డు పనుల విషయంలో కూడా కాంట్రాక్టర్ కు విధులు రాకపోయేసరికి ఎన్నో ఇబ్బందులు ఆటంకాలు జరిగాయని తాను కాంట్రాక్టర్ కు అండగా నిలిచి భరోసా ఇచ్చి అవసరమైతే తన జేబు నుండి ఆర్థికంగా సహకారం అందజేసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయ్యవారిపల్లి వంతెన విషయంలో తన సుముఖంగా ఉన్నానని కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిధులు లేక వెళ్లిపోయాడని అతని తప్పు లేకపోయినప్పటికీ అతనికి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చి మళ్లీ ప్రారంభించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

### నిమజ్జనంలో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి: సీఐ


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే ఊరేగింపులో డిజేలకు, ప్యాడ్‌బ్యాండ్‌లకు అనుమతి లేదని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండపాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ బాలస్వామి మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందుగా రూట్‌ను పరిశీలించి అడ్డంకులు ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. డిజేలకు, ప్యాడ్ బ్యాండ్‌లకు అనుమతి లేదని, వాటికి ఒకవేళ బయానా ఇచ్చి ఉంటే తిరిగి వాపసు తీసుకోవాలని ఇబ్బందులు కలిగితే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు ( మినిట్యాంక్‌బండ్) వద్ద క్రేన్లు అందుబాటులో ఉన్నాయని వినాయక విగ్రహాలను అక్కడే నిమజ్జనం చేయాలని ఇతర చెరువుల్లో వేయకూడదని ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో డిఐ జె.శ్రీనివాస్, ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, రాఘవేందర్, హీనా, గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతను పూడ్చిన ప్రజాప్రతినిధులు


రోడ్డుపై గుంతను పూడ్పించిన నాయకులు

**ధారూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని అంపల్లి నుంచి ధారూర్ వెళ్ళు రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడింది విషయం పాఠకులకు తెలిసిందే, బుధవారం ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్సింగ్ ఆధ్వర్యంలో గుంతు పైప్‌లు వేసి జెసిబి సహాయంతో పూడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదాలు జరుగకుండా తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పలువురు వాహనదారులు, గ్రామస్తులు మండల పార్టీ అధ్యక్షులు మన్సింగ్‌కి అభినందించారు. దీంతో రాకపోకలు సాఫీగా జరుగుతున్నాయి.

## ఖననం చేసిన శవానికి పోస్టుమార్టం


పూడూరు మండలం దేవనోనిగూడలో నిర్వహించిన శవపోస్టుమార్టానికి హాజరైన తహశీల్దారు విజయ్‌కుమార్,ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి తదితరులు

**పూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ఖననంచేసిన శవాన్నితీసి పోస్టుమార్టం చేసిన సంఘటన బుధవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ భరత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడ గ్రామానికి చెందిన మహ్మద్‌గౌస్‌పాషా (27)అనేవ్యక్తి గతనెల 22వతేదిన పురుగుల మందు సేవించడంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని వెల్‌నెస్ ఆస్పిటల్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ 28వతేదిన మృతిచెందగా,కుటుంబీకులు స్వగ్రామం దేవనోనిగూడలో శవాన్ని ఖననం చేశారు.అనంతరం మహ్మద్‌గౌస్ మృతిపై అనుమానం వ్యక్తంచేస్తూ మృతుడి తండ్రి మహ్మద్ జాఫర్ ఈనెల 1వతేదీన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు.ఈ మేరకు కేసునమోదు చేసుకున్న చెన్‌గోముల్ పోలీసులు బుధవారం పూడూరు తహశీల్దారు విజయ్‌కుమార్ సమక్షంలో దేవనోనిగూడ గ్రామానికి వెళ్లి పాతిపెట్టిన శవాన్ని తీసి శవపంచనామా, శవపరీక్ష నిర్వహించి,కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్షంతోనే యూరియా కొరత

**..కేవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పలి మల్కయ్య**


యూరియ లారి ముందు బైఠాయించిన రైతులు

**యాలాల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష మూలంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియ కొరత ఏర్పడిందని కేవిపిఎస్ జిల్లాప్రధానకార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప అన్నారు. రైతులకు సరిపడా యూరియ అందించడంలో ప్రభుత్వనిర్లక్షం వీడాలని రైతులతో కలిసి యాలాల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. యూరియ లారి ముందుకూర్చొని అడ్డుకున్నారు. దీంతో అధికారులకు, రైతులకు మధ్య గొడవ జరిగింది. యాలాల్ ఎస్ఐ విఠల్, పోలీసులు అక్కడ చేరుకొని గొడవ సద్దుమనిగించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖరీప్ సీజన్ ప్రారంభం కాకముందే సాగు విస్తీర్ణం అంచనా వేసి రైతులకు యూరియ అందించవలసిన భాధ్యత ప్రభుత్వానిపై ఉందని అన్నారు. రైతులకు సకాలంలో యూరియ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వం ఎక్కువరోజులు నిలవలేదని పరోక్షంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్రె ఆశప్ప, నారాయణ, నర్సయ్య ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం పై కుట్ర చేయడం తగదు..


ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**దుద్యాల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** 70 లక్షల ఎకరాలలో పంటలకు పుష్కలంగా నీరందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు తగవని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషా అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ రైతుల కంట కన్నీరు తుడిచి పంటలు పండించుకునేందుకు పుష్కలంగా నీరు అందించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంచిగా ఉన్న ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కూలిపోయిందని అసత్య ప్రసరాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. కాళేశ్వరం నిర్మాణం పై విచారణ జరపాలని సిబిఐకి అప్పగించడం వె ఎక చాలా పెద్ద కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేంద్రంతో కుమ్మక్కై కెసిఆర్ పరువు ను దిగజార్చాలని చూస్తున్నారని అన్నారు. ప్రాజెక్టుపై ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన పంటలు పండించుకునే రైతులకు నిజం తెలుసు అని అన్నారు. సిబిఐకి అప్పగించిన కేసు ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కష్టపడి చదివి ఉన్నత స్థానం చేరాలి

**-రిటైర్డ్ డీఈఓ నారాయణ రెడ్డి**


విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న నారాయణరెడ్డి

**ధారూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాల ు ఆధిరోహించాలని రిటైర్డ్ డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ధారూర్ మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బ్యాచ్, బెల్ట్‌ల ు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నరేందర్, సంతోష్ కుమార్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి డీకే అరుణను కలిసిన వెంకటేష్ గుప్తా

**షాద్ నగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో గల ఎంపీ డీకే అరుణ నివాసంలో మర్యాద పూర్వకంగా బిజెపి నేతలు అందె బాబయ్య, కాకున్నారు వెంకటేష్ గుప్తా లు కలిసి తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఎంపీకి అందజేశారు.మీపై బాలాజీ ఆశీస్సులు ఉండాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా షాద్నగర్ టౌన్ లోని చటాన్ పల్లి పై ఓవర్ బ్రిడ్జి కేశంపేట రోడ్డు గల అండర్ పాస్ వేయాలని, నియోజకవర్గంలోని కొన్ని తండాలకు ఐమాక్స్ లైట్లు పంపించడం జరిగిందని చెప్పారు గ్రామపంచాయతీలకు ఎంపి గారిని అభ్యర్థించడం జరిగింది ఆమె దానికి సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభం ప్రారంభిస్తామని తెలియజేయడమైనది, నియోజావర్గం లోని పలు అంశాలను చర్చించారు.

## ఆమనగల్లులో ఘనంగా ఎల్ఐసి వార్షిక దినోత్సవం



పాపిశెట్టిరాముకు పాలసీ అకౌంట్‌ను అందిస్తున్న మేనేజర్ భాస్కర్‌రెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మంగళవారం జీవిత భీమా ఏజెంట్లు ఎల్ఐసి 69వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కల్వకుర్తి బ్రాంచి మేనేజర్ భాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ రాజబాబు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ గుజ్జరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాముకు నూతన పాలసీని అందజేశారు. ఈసందర్భంగా బ్రాంచీ మేనేజర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 7 దశాబ్దాలుగా భీమా రంగంలో ఎల్ఐసి చెరగని ముద్ర వేసిందన్నారు. అందుకు ఎల్ఐసి అందిస్తున్న నాణ్యమైన సేవలే కారణమని కొనియాడారు. భీమాతో ధీమాగా జీవితం సాగించవచ్చని, ప్రతిఒక్కరూ విధిగా భీమా చేసుకోవాలని అందుకు ఎల్ఐసిని ఆశ్రయించాలని భాస్కర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీకర్, కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు



**కొత్తూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
విఘ్నాధిపతి ఆశీస్సులతో ఘనంగా వినాయక పూజలు కొత్తూరులో చైతన్య యూత్, విఘ్నాలను తొలగించే ఆది విఘ్నాధిపతి శ్రీ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, కొత్తూరు పట్టణంలోని ఎస్సీ కాలనీలో బుధవారం చైతన్య యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడు తోడుంటే అన్ని విజయాలు సాధ్యమవుతాయి. సమాజంలో ఐక్యత, భక్తి, శాంతి నెలకొనేలా ప్రతి ఒక్కరూ చవితి ఉత్సవాలను జరుపుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని వినాయకుడిని ప్రార్థించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. విఘ్నాధిపతి వినాయకుని ఉత్సవాలు ఆధ్యాత్మికతతో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని యూత్ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ అధ్యక్షుడు జంగగాళ్ల సతీష్, యూత్ సభ్యులు రామచంద్రయ్య, కె లక్ష్మయ్య, కే రమేష్, టి శంకర్, టి గణేష్, టి వెంకటేష్, జి గణేష్, టి వెంకటేష్, జె బాల్రాజ్, జె యాదగిరి, కే రమేష్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేకుండానే చెట్లు నరికివేత..!

### చోద్యం చూస్తున్న అధికారులు



**మంచాల,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
మంచాల గ్రామపంచాయతీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అనుమతులు లేకుండానే చెట్లు నరికి వేశారు.అనుమతులు లేకుండానే చెట్లు నరికి వేస్తున్నారని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించట్లేదని స్థానికులు వాపోతున్నారు. ఒకవైపు పల్లె ప్రగతి పేరుతో గ్రామాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం మొక్కలు నాటుతుంటే పెద్ద పెద్ద చెట్లని నిర్లక్ష్యంగా నరికి వేయడం ఎంతో బాధాకరమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎంపి నిధుల నుండి గ్రామాలకు ఐమాక్స్ లైట్లు

### -హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు



**కేశంపేట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**
గ్రామాలలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఉమ్మడి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ కు కేశంపేట మండల బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు.కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ కొండారెడ్డిపల్లి గ్రామాలకు ఐమాక్స్ లైట్లు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి. బిజెపి యువ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాణం ఉదయకుమార్ గౌడ్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అడిగిన వెంటనే గ్రామాలకు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేందుకు నిధులను మంజూరు చేసిన ఎంపీడీకే అరుణకు కేశంపేట మండల బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ గ్రామాల అభివృద్ధి కై గతంలో పలు పనుల నిమిత్తం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అరుణమ్మకి వినతిపత్రాలు అందజేశారు.అందులో భాగంగానే ఎంపీ నిధులతో కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామానికి ఐ మాక్స్ లైట్ రావడం పట్ల అరుణమ్మ, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి బిజెపి సాంస్కృతిక శాఖ రంగారెడ్డి జిల్లా కొకన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదములు తెలిపారు.అతి త్వరలో మరిన్ని పనులు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,బిజెపి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## నృత్యం-నాటికలతో మెరిసిన కొత్తూరు కళా ఉత్సవ్ పోటీలు



**కొత్తూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
జడ్పిహెచ్ఎస్ కొత్తూరులో కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీలు, ప్రతిభా ప్రదర్శనతో ఆకట్టుకున్న విద్యార్థులు బహుమతులు అందుకున్న విజేతలు. జడ్పిహెచ్ఎస్ కొత్తూరు పాఠశాలలో బుధవారం మండల స్థాయి కళా ఉత్సవ్ సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నృత్యం, గానం, నాటికలు, కథా వచనం, చిత్రలేఖనం వంటి విభాగాల్లో పోటీపడ్డారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో విజేతలుగా గ్రూప్ డాన్స్ విభాగంలో ఎస్.వి.ఆర్. హై స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు. నాటిక విభాగంలో మెరీడియన్ స్కూల్ విద్యార్థులు రెండవ బహుమతి సాధించారు. సోలో డాన్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ కొత్తూరు 6వ తరగతి విద్యార్థిని శిక్షా సింగ్ మొదటి బహుమతి, జడ్పిహెచ్ఎస్ పెన్జర్ల విద్యార్థిని రెండవ బహుమతి అందుకున్నారు. స్టోరీ టెల్లింగ్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ కొత్తూరు 6వ తరగతి విద్యార్థిని మేఘన రెండవ బహుమతి పొందగా, లిటిల్ ఆంగిల్ హై స్కూల్ విద్యార్థిని సాక్షి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆర్ట్ విభాగంలో సన్‌షైన్ హై స్కూల్ విద్యార్థిని సంధ్యకుమారి మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, కళా ఉత్సవ్ వంటి పోటీలు విద్యార్థుల్లోని దాగిన ప్రతిభను వెలికితీసి, సృజనాత్మకతను పెంపొందిస్తాయి. పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నృత్యం, గానం, నాటికలు వంటి విభాగాల్లో కూడా మెరుగైన భవిష్యత్తు సాధించే సామర్థ్యం కలిగి ఉన్నారు. ఇలాంటి వేదికలు వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయి. విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థి మా గర్వకారణమే అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విజేతలందరినీ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు రాజు, భగవంతు, శ్రీనివాసులు, సుజాత, లీలరాణి, నవనీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల

### -ప్రమాదం పొంచి ఉంది కూల్చీవేయాలని గ్రామస్థులు డిమాండ్

### -మండల విద్యాశాఖ అధికారికి వినతి



**మొయినాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
20 ఏళ్ళుగా నిర్మానుషంగా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కూల్చీ వేయాలని గ్రామస్థులంతా తీర్మాణించుకోని మండల విద్యాశాఖ అధికారి మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు, మొయినాబాద్ మండలంలోని అప్పరెడ్డి గూడ, గ్రామంలో 50ఏళ్ల క్రితం నిర్మించినటువంటి ప్రభుత్వ పాఠశాల గత 20 ఏళ్ళుగా నిర్మానుషంగా పడిఉందని, ఇరువై సంవత్సరాల క్రితం పాత భవనం శిధిలావస్థలో పడిఉందని, నూతన పాఠశాల భవనాన్ని నిర్మించారు, అప్పటి నుండి గ్రామ పంచాయితి వద్ద ఉన్న పాఠశాల భవనం పూర్తిగా ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగ పడిఉంది, దానిని కూల్చీవేయాలని గ్రామంలోని గ్రామస్తులంతా ఏకదాటి పూకి వచ్చి ఒకే నిర్ణయంతో తీర్మానం చేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ఇరువై ఏళ్ళుగా పాడుబడి ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం గ్రామ నడిబోడ్డులో ఉంది, అది నిర్మానుషంగా ఉందని, రాత్రి పూట రైతులు మార్కెట్ వెళ్లే సమయంలో, మార్కెట్‌కు వెలాల్సిన వాహనం బండి కోసం ముందస్తుగానే వచ్చి అక్కడ పాడుబడిన పాఠశాల భవన వరాండాలో కొన్ని సందర్భాల్లో కూర్చోడం జరిగిందని, అలాంటి సమయంలో పై పెచ్చులు ఊడిపడి అక్కడ కూర్చున గ్రామ రైతుల పై పడి గాయాలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, గ్రామంలోని పిల్లలు అడుకుంటు అందులోకి వెలితే వారి పరిస్థితి ఎంటని గత కొన్ని సార్లు, గ్రామ కార్యాదర్శికి, విధ్యాశాఖ అధికారులకు ఎన్నో మార్లు పిర్యాదుచేసినప్పటికి ఇప్పటికి ఎవరు చర్యలు తీసుకోలేదని, ఈ రోజు గ్రామస్తులమంతా కలిసి మండల విధ్యాశాఖ అధికారికి పిర్యాదు చేయడం జరుగుతుందని, ఎన్ని మార్లు స్థానిక అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకముందే, పూర్తిగా శిధిలావస్థలో పడి ఉన్న భవనాన్ని కూల్చీవేయాలని గ్రామస్తులు డిమాండ్, చేశారు, ఈ కార్యాక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్దులు ఈ కార్యాక్రమంలో పాల్గొన్నారు,

## అన్నదానం మహాదానం

### -గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్



గణనాథుడి సేవలో ధారాసింగ్

**పెద్దేముల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అన్నదానం మహాదానమని, గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ ఆకాంక్షించారు. బుదవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో గల్లిబాయ్స్ ఉత్సవ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ధారాసింగ్ మాట్లాడుతూ సర్వ విఘ్నాలకు అధిపతి అయిన గణనాథుడికి పూజలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని, మనిషి తృప్తి పడేది అన్నదానంలోనేనని అన్నారు.గణనాథుడిని ఏర్పాటు చేసి అన్నదానం చేసిన గల్లిబాయ్స్ ఉత్సవ కమిటి సభ్యులపై ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకుడు లోంక నర్సిములు, నాయకులు నసీర్, లాల్‌రెడ్డి, ప్రకాష్, రాంరెడ్డి, బీరప్ప, కమిటి సభ్యులు సంగమేశ్వర్, అనిల్, శ్రీను, జనార్ధన్, నవీన్, బసంత్, వెంకట్, శ్రీశైలం, రవి, అనంత్, విష్ణు,తేజ, సాయి, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## లక్షలు వెచ్చించినా.. లక్ష్యం మరిచారు

### -నిరాధారణకు గురై ,పిచ్చి మొక్కలతో నిండిన వ్యాయామశాల



మేకగూడలో పిచ్చి మొక్కలతో నుండి వెలవెలబోతున్న ఓపెన్ జిమ్

**నందిగామ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త,**
శారీరక, మానసిక,ఉల్లాసం పాటు.. చిన్నారి బాల బాలికల సంపూర్ణ ఆరోగ్యం కోసం లక్షలు వెచ్చించి నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిరాధారణకు గురై వేలవేల పోతుంది. నందిగామ మండలం మేకగూడ గ్రామంలో నాట్కో ట్రస్ట్ గత కొన్నేళ్ల క్రితం గ్రామపంచాయతీ సహకారంతో వ్యాయామ క్రీడా పరికరాలు, పిల్లలు ఆడుకునే వస్తు పరికరాలతో ఓపెన్ జిమ్(వ్యాయామశాల) ఏర్పాటు చేశారు. కొత్తలో పిల్లలతో ఉదయం, సాయంత్రం వేళల్లో కళకళలాడింది. నిర్వహణలోపమో, మరి ఇతర కారణమో తెలియదు గాని ఓపెన్ జిమ్ వేలవేల బోతుంది. వ్యాయామ పరికరాలన్నీ తుప్పు పట్టి, జనవాసాల మధ్య పిచ్చి మొక్కలతో నిండి విషపురుగులకు నివాస యోగంగా మారింది. అసలే వర్షాకాలం, రోగాలు ప్రబలే ఆస్కారం ఉన్నందున సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారి, పారిశుద్ధ్య సిబ్బంది స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిడితాండాలో అన్నప్రసాద వితరణ

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు.

**నందిగామ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
నందిగామ మండలం సిడితండాలో కాంగ్రెస్ నేత,మాజీ ఉప సర్పంచ్ ముడావత్ గబ్రుచౌహాన్ కుటుంబ సభ్యులు వినాయకునికి పూజలు చేసి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ పూజల్లో మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి, పాల్గొ న్నారు, కొత్తూరు మాజీ పర్సన్ ఇంచార్జ్ కే సదానంద్ గౌడ్,మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి చంద్ర పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రాజగోపాల్, నాయకులు ముడా వత్ తేజ్యా, విస్లావత్ గోపాల్, డైరెక్టర్ రూప్ సింగ్, పాతుల వత్ శ్రీనివాస్ ,కిషన్ నాయక్, లింబ్యా, విజయ్ నాయక్, తోట శివయ్య, చందర్, జింకల జంగయ్య యాదవ్, ఎన్ రవీందర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, వి హనుమంతరావు, కల్వకోలు శేఖర్ గౌడ్,తోట మహేందర్, నాగరాజు, పి వాసు, పి రమేష్, రమేష్, వర్తియా రంజిత్, ధనరాజ్ పాల్గొన్నారు.

## సల్వేంద్రిగూడలో క్లీన్ అండ్ గ్రీన్

### ప్రభాతవార్తకు స్పందించిన అధికార యంత్రాంగం



సల్వేంద్రి గూడలో పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్న పంచాయతీ పారిశుద్ధ కార్మికులు.

**నందిగామ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సల్వేంద్రిగూడలో నెలకొన్న దుర్గంధ పూరితమైన మురుగు కాలువను బుధవారం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పారిశుద్ధ్య సిబ్బంది చేత శుభ్రం చేయించారు. మాకు ఎన్నాళ్ళు ఈ దోమలబాధ అనే శీర్షికతో ఈనెల 3 న ప్రభాత వార్త లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో సుమతి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ సిబ్బంది చేత పారిశుద్ధ్య పనులు చేపట్టి, బ్లీచింగ్ పౌడర్ వేసి, ఫాగింగ్ చేశారు. మురుగునీటి గుంతను శుభ్రం చేసి దోమల బెడదను నివారించినందుకుగాను కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి : మధుసూదన్ రెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**
యువత స్వయం శక్తితో ఎదిగి పది మందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలని గ్రంథలయ సంస్థ జిల్లా చైర్మన్ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో షాబాద్ చెందిన చరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరి టిఫిన్ సెంటర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత స్వశక్తితో ఎదుగుతూ ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయిలో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, తమకు నైపుణ్యమున్న రంగాల్లో రాణించాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సైతం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాయితీలు సైతం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, నర్సింలు, మహేందర్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాహుల్, సుభాష్ రెడ్డి, కిషోర్, రఫిక్, సూర్య, శ్రీనివాస్, శేఖర్, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### -అందరి చూపు బిజెపి వైపు

### -మాజీ వైస్ ఎంపిపి నరసింహ యాదవ్



**కేశంపేట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త లక్ష్యంతో పని చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు పసుల నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బూతులలో భారతీయ జనతా పార్టీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు, గ్రామాలలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలపై ప్రజలకు నమ్మకాలను కోల్పోయారని ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అందరి చూపు బిజెపి వైపే ఉందని ఆయన అన్నారు. అనంతరం కార్యకర్తలు గ్రామాలలో చేయాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రధాన కార్యదర్శిలు తట్టెపల్లి నరసింహ, కల్వపూలు తిరుపతి మండల కోశాధికారి పాలాభి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా, యాదగిరి గౌడ్, పాండు, రాఘవేందర్ శ్రీనివాస్ గౌడ్, గణేష్, రాజేష్, దాసరి మహేష్, మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో తీరనున్న కరెంటు కష్టాలు

### ఎమ్మెల్యే శంకర్‌కు ధన్యవాదాలు తెలిపిన లేమామిడి గ్రామస్తులు



**కేశంపేట సెప్టెంబర్ 3 ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది గ్రామాలలో కరెంటు కష్టాలు తీర్చింది అని అన్నారు లేమామిడి గ్రామస్తులు. కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామపంచాయతీలో గత కొంతకాలం నుండి గ్రామంలో సరిపడ కరెంటు లేక గ్రామస్తులను కష్టాలు వెంటాడుతున్నాయి. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లి గ్రామంలో కరెంట్ వల్ల నెలకొన్న పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామ పంచాయతీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లేమామిడి, గాంధీ శంకర్ పల్లి, తుర్కలపల్లి లో విద్యుత్ పనులకు కావాల్సిన సామాగ్రి కోసం నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ కు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామానికి కొత్త వెలుగులు తెస్తున్న నాయకుడు శంకరన్న అని కొనియాడారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నాయకులు ప్రకాష్ గౌడ్, బాలాజీ,ఆంజనేయులు, రాజశేఖర్, వెంకటేష్,పాండు,వెంకటయ్య, శివ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం : నరసింహ



చౌదర్‌పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

**యాచారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**
యాచారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను. ఎంపీటీసీలను. గెలిపించుకుంటానని యాచారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌర నరసింహ అన్నారు. బుధవారం యాచారం మండలం పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల అధ్యక్షులు గౌర నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ఎన్నికల్లో యాచారం మండలంలో ని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ ద్వారానే రాజకీయ చైతన్యం వచ్చిందని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంగల కృష్ణ జక్క రామిరెడ్డి మెట్టు దామోదర్ రెడ్డి నక్క మహేందర్ యాదవ్ కొంగర వెంకట్ రెడ్డి లతీఫ్ యాచారం మండల నాయకులు నక్క వెంకటేష్ సభావత్ అర్జున్ ఇంజమల్ల దాసు చౌదర్పల్లి గ్రామ నాయకులు మాజీ ఎంపిటిసి కొంగర జంగయ్య కొమ్ము యాదయ్య గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చౌదరిపల్లి గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుకొమ్ము యాదయ్య ,ఉపాధ్యక్షులు గొర్రె బీరప్ప కొంగర యాదయ్య , ప్రధాన కార్యదర్శి కొంగర శ్రీశైలం , కార్యదర్శులు, గొర్రె మల్లేష్ ముక్కెర యాదయ్య, కోశాధికారి కొమ్ము మల్లయ్య , సలహాదారులు ముక్కెర రాములు, కొంగర జంగయ్య, సన్నాయిల రాజులను ఎన్నుకున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ధర్నా

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాలతో వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,మండల మాజీ జడ్పిటిసి కోట్ల మహిపాల్ మాట్లాడుతూ…తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వితంగా మూసేసి నది జలాలను ఆంధ్రకు తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద కుట్ర చేస్తున్నారని ఈసంధర్భంగా వారు ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడో ఒకచోట కుంగిపోతే దాన్ని సిమెంట్ కాంక్రీట్‌తో సరిచేయాల్సింది పోయి రాజకీయం చేస్తున్నారని అన్నారు.యూరియాకోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుందని,హామీల అమలులో రాష్ట్రప్రభుత్వం విఫలమైదని అన్నారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,ఆయాగ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## మల్లారెడ్డి గూడలో ఘనంగా గణనాథుని నిమజ్జనం

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**



మల్లారెడ్డి గూడలో వినాయకుని ఊరేగిస్తున్న గ్రామస్తులు

షాబాద్ మండలం మల్లారెడ్డి గూడ గ్రామంలో బుధవారం గణనాథునికి ఘనంగా పూజలు జరిపి నిమజ్జనం చేశారు. ఉదయం నుండి స్వామికి ప్రత్యేక పూజలు చేసి, ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గ్రామంలో ఊరేగించి భక్తి కీర్తనలు పాడుతూ గంగమ్మ ఒడిలోకి చేర్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దళిత సంఘాల నేతలు

**మేడ్చల్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి ఆధ్వర్యంలో బీసి, ఎస్సి, ఎస్టి సంఘాలతో కలసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ అనంతరం యాదగిరి మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై కనీసం చర్చ జరగకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికన రాజకీయంగా పోటీ చేసేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేవంకు అన్ని సంఘాలతో కలసి పోరాటం కొనసాగిస్తామన్నారు. ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు మాట్లాడుతూ ఈ పోరాటంలో దళిత, బహుజన విద్యార్థి యువజనులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తొందరగా అమలు అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు హోమరాజ్. ప్రధాన కార్యదర్శి కిషోర్, దళిత సంఘాల మెదక్ జిల్లా అధ్యక్షులు హృద్యరంజన్, అంబేద్కర్ సంఘం నాయకులు ప్రవీణ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.